# జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివిధాలుగా సహకరిస్తాం

## నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్





వేడివల్లి, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) :జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అండగా ఉంటామని నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్ మేకల భారతి గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2022 డైరీని బొంతు రామ్మోహన్ స్థానిక టీఆర్ఎస్ నాయకుడు బండారు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బండారి శ్రీవాణి వెంకట్రావులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడం ద్వారానే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమవుతుందన్నారు . ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతియేటా విస్తృతమైన సమాచారం తో కూడిన డైరీని ఆవిష్కరిస్తున్నందుకు, జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, ప్రజా సేవ కార్యక్రమాలు చేపడుతున్న ఉప్పల్ ప్రెస్ క్లబ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టులకు పార్టీలకు , రాజకీయాలకు అతీతంగా అండగా నిలవాలని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మోతే వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలరాజ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా నిలిచిన ఉప్పల్ నాయకులకు టీయూడబ్ల్యూజే తరపున ధన్యవాదాలు తెలియజేశారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి ఉప్పల్ జర్నలిస్టుల సంక్షేమంతో పాటు వారికి ఆరోగ్య బీమా చేయించేందుకు తాను కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం రామంతాపూర్ కార్పొరేటర బండారి శ్రీవాణి వెంకట్రావు, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు శామీర్ పేట ధర్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గంధం జోస్నా నాగేశ్వరరావు, ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి లు జర్నలిస్టులు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.నరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. సురేష్ కుమార్, పి సాగర్, ఏ.వి. శ్రీధర్ రావు, కోశాధికారి ఆర్ యాదగిరి గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎం అశోక్, దాస రాజు, సంయుక్త కార్యదర్శులు జి. శివాజీ, గుత్తి శేఖర్, సలహాదారులు కె. చంద్రమౌళి, డి. సురేష్, ఎం రామ్ ప్రసాద్ శర్మ, కే. రాజు, శ్రీశైలం,కే. శ్రీనివాస్, వి కిషోర్ పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోవాలి: యువజన నాయకుడు ఫిరోజ్



ఇబ్రహీంపట్నం జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి : నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ సభ్యత్వ కార్యక్రమం లో పాల్గొనాలని రేపు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని పునర్వైభవం తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన పని విధానాన్ని తెలియాలని కాంగ్రెసు పార్టీని రాబోయే రోజుల్లో లో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సీటు కైవసం చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తక్షణమే సభ్యత్వం తీసుకుని పార్టీలో కీలక పాత్ర పోషించాలని ఆయన తెలిపారు.

## తల్లాడ ఎస్సైగా సురేష్ బాధ్యతలు స్వీకరణ..



తల్లాడ, జనవరి 28 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ సబ్ ఇన్స్ పెక్టర్ గా పి. సురేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై నరేష్ బదిలీ అయిన విషయం తెలిసిందే. ఖమ్మం సీపీ ఆదేశాల మేరకు వెయిటింగ్ లో ఉన్న సురేష్ కు తల్లాడలో పోస్టింగ్ ఇచ్చారు. వైరా, చింతకాని ఎస్సైగా పనిచేసిన అనుభవం ఆయనకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. పేకాట, జూదం, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానన్నారు.

## మార్చి మాసాంతం లోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, జనవరి 28, ప్రజాపాలన :జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను మార్చి 31వ తేదీ లోగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సహాయ పంచాయతీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల నిర్వహణ కొరకు మంజూరైన మెటీరియల్ కంపోనెంట్ మొత్తాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 5 చొప్పున వరికల్లాల పనులు వేగవంతంగా నిర్వహించాలని, హరితహారం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నర్సరీకి సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయడంతో పాటు ప్రతి మొక్కకు ట్రీగార్డ్ ఏర్పాటు చేసి పరిరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉపాధిహామీ పనులలో మంజూరైన మెటీరియలకు సంబంధించిన చెల్లింపులను మార్చి 31వ తేదీ లోగా పూర్తి చేయాలని, జిల్లాకు సంబంధించిన మెటీరీయలు జిల్లాలో చేపట్టే పనులకు పూర్తి స్థాయిలో వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీలారం గ్రామాన్ని చల్లంగా చూడు తల్లీ...!

**సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నర్సిములు**



వికారాబాద్ బ్యూరో 28 జనవరి ప్రజాపాలన : గ్రామానికి ఎలాంటి చీడపీడలు రాకుండా రక్షించాలని గ్రామదేవతలను భక్తిపపత్తులతో కొలుస్తారు. పాడిపంటలు పశు సంపదతో ప్రతి ఇల్లు కళకళలాడాలని కోరుతూ మొక్కులు చెల్లించుకుంటారు. వికారాబాద్ మండల పరిధిలోని పీలారం గ్రామంలో జరిగే గ్రామ దేవతల జాతర ఉత్సవాలకు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సామల పురుషోత్తం రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నర్సిములు ఆధ్వర్యంలో ఊరడమ్మ మైసమ్మ గ్రామ దేవతలకు ప్రత్యేక బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించారు. ప్రతి ఇంటిని శుభ్రపరిచి కల్లాపి చల్లి అందమైన రంగు రంగులతో ముగ్గులు పరిచారు. ఇంటిల్లిపాది తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక నైవేద్యాన్ని పిండివంటలతో తయారు చేశారు. నూతన కుండను తెచ్చి శోభాయమానంగా అలంకరించారు. గ్రామదేవతలకు అర్పించే నైవేద్యాన్ని నూతన కుండలో ఉంచి కుండపైన వేపకొమ్మల మధ్యన దీప జ్యోతులను వెలిగించారు. ప్రతి ఇంటిలో తయారైన బోనాన్ని డప్పు వాయిద్యాలతో ప్రధాన వీధుల్లో కి పోతురాజు విన్యాసాలతో తీసుకొచ్చారు. ప్రధాన వీధుల గుండా బోనాల ఊరేగింపు లో పోతురాజుల విన్యాసాలు యువకుల డప్పు వాయిద్యాల కేరింతలు ప్రధాన వీధులన్నీ ప్రతిధ్వనించాయి. గ్రామానికి చీడపీడలు లాంటివి రాకుండా గ్రామ దేవతలు రక్షిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మాణిక్య రెడ్డి, సంజీవ్ కుమార్, గ్రామ ప్రముఖులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ పురం గ్రామ ప్రజలు మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కి వినతిపత్రం అందజేత....



ఎర్రుపాలెం జనవరి 28 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని జమలాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోగల సత్యనారాయణపురం గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 58 లో 382 కుటుంబాలు భూమి కలదు. గత కొన్ని సంవత్సరాలు రైతులు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని సాగులో ఉన్న రైతులు కాకుండా సాగులో లేనివారికి వేరే వాళ్ళ కు పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నారని, నిజమైన రైతులు నష్టపోతున్నారని సాగు చేసుకుంటూ అనుభవంలో ఉన్న వారికి పట్టాదారు పాసు పుస్తకాలు కల్పించాలని వారు మధిర క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దోమందుల సామేలు, సర్పంచ్ వెర్రి వెంకట్రావు, తదితరులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కులవృత్తి దారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**...బిజేవైఎం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్**



జన్నారం రూరల్, జనవరి 28 , ప్రజాపాలన:మండలంలోని అన్ని కులవృత్తి దారులను రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పించి ఆదుకోవాలని బిజేవైఎం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ కోరారు, శుక్రవారం ప్రజాపాలనతో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో వేలాది మంది కులవృత్తి దారులు అభయారణ్యంపై ఆదారపడి జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు.,మేదరి కులస్తులు ఆడవిలో లబించే వెదురు ద్వారా ఉపాధి పొందుతూ వారి జీవనం కోనసాగేదని, గొల్ల కురుమలు అడవికి గేదెలను గోర్రెలను మ్యాకలను తోలుతు వారి కుటుంబ పోషణ సాగేదని, రైతు వ్యవసాయానికి సరిపాడ మూడి సరుకుకు ఆడవిపై ఆదారపడి కర్ర ద్వారా అవసరమైన పరికరాలు చేసుకునేవారని, ఇతర కులవృత్తి దారులు ఆడవి చెట్లు పండ్లు ద్వారా వారి జీవన ఉపాధి వుండేదని అన్నారు. ఐతే ప్రభుత్వం అడవి లోపలికి వేళ్లాకుండా అదేశాలు జారీ చేయడంతో వీరంతా ఉపాధిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి కల్పించి మండల కులవృత్తి దారులు ఆదుకోవాలి డిమాండ్ చేశారు..

## పల్లి అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన హరీష్ రావు కి స్వాగతం పలికిన బెల్లం ఉమా వేణుగోపాల్..



పాలేరు జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి :టిఆర్ఎస్ పార్టీ ట్రబుల్ షుటర్. రాష్ట్ర మంత్రి హరీష్ రావుకు ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం. ఉమా వేణుగోపాల్, స్వాగతం పలికి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రూరల్ మండల జెడ్ పి టి సి వరప్రసాద్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాక్సినేషన్ ప్రక్రియ



బోనకల్, జనవరి 28 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామంలో సర్పంచ్ మర్రి తిరుపతి రావు అధ్యర్యంలో వాక్సిన్ కార్యక్రమం చేపట్టారు. ప్రతిఒక్కరు రెండు డోసుల వాక్సిన్ వూర్తి చేసుకోవాలని ఇంటింటికి వెళ్లి, గ్రామ ప్రజలకు ఓమిక్రాన్ పై అవగాహన కల్పిస్తూ వాక్సిన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అందరు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, ముఖ్యంగా రెండు డోసుల వాక్సిన్ వేయించుకోవాలని కోరారు. జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలు ఉంటే బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రి లో కరోనా పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరశురామ్, ఏ. యన్. యం, ఆశా వర్కర్లు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగ్యాడలో చెక్ డ్యాం నిర్మాణం ఆపాలి: గంగ్యాడ గ్రామ రైతులు



వికారాబాద్ బ్యూరో 28 జనవరి ప్రజాపాలన : రైతుల అనుమతి లేకుండా చెక్ డ్యాం నిర్మాణం పనులు చేపట్టడం సమంజసం కాదని గంగ్యాడ గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నీటి పారుదల శాఖ జిల్లా అధికారి బి.సుందర్, డిఈ వరప్రసాద్ లకు గంగ్యాడ గ్రామ రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గంగ్యాడ గ్రామ రైతులు ఉపేందర్ రెడ్డి, పసిక నాగార్జున రెడ్డి, శాపురపు శ్రీనివాస్ లు మాట్లాడుతూ గ్రామంలోని రైతుల భూములు సర్వే నంబర్లు 45,46,47,246,(240),41,42,131, 238, 259, 260, 262,241, 239, 256, 226, 225, 128,139, 130, 232, 242 సర్వే నంబర్లలో సుమారు 110 ఎకరాల భూమి కలదన్నారు. ఇట్టి భూమి మూడు గ్రామ శివారులు గంగ్యాడ, లింగంపల్లి, ఎల్లకొండ గ్రామాలలో కలదని పేర్కొన్నారు. పూర్తి సాగులో ఉన్న భూమిని ఎడారిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంగ్యాడ గ్రామం నుండి ఒకే నక్షా బాట ఉందని స్పష్టం చేశారు. నక్షా బాటకు ఎదురుగా 2 కోట్ల నిధులతో చెక్ డ్యాం నిర్మాణం చేపట్టారని వివరించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గంగ్యాడ గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన స్థలంలో కాకుండా సాగు భూములలో చెక్ డ్యాం నిర్మాణం చేపట్టడం వలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణం చేపట్టుటకు రైతుల అభిప్రాయాలను తీసుకోకుండా చేపట్టడం అమానుషమని విచారం వ్యక్తం చేశారు. జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు చెక్ డ్యాం నిర్మాణం చేపట్టే స్థలానికి వచ్చి రైతుల అభిప్రాయాన్ని సేకరించి చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగ్యాడ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



జన్నారం రూరల్, జనవరి 28 ప్రజాపాలన: మండలంలోని మెర్రిగూడ గ్రామ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన దుర్గం రాజం (55) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మొర్రిగూడ గ్రామానికి చెందిన దుర్గం రాజం కూలిపని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటాడు. గురువారం సాయంత్రం పని ముగించుకుని సైకిల్ పై ఇంటికి వెళ్ళుతున్న సమయంలో మల్లాపూర్ గ్రామానికి చెందిన అనిల్ మోటర్ సైకిల్ పై వెళ్ళుతూ వెనుక వైపు నుండి సైకిల్ పై వెళ్ళుతున్న దుర్గం రాజం ను ఢీకొనడం ద్వారా ఆయన అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి, సతీష్ పేర్కొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా భాగం బ్రదర్స్



బోనకల్, జనవరి 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో గోవిందాపురం గ్రామంలో మేడి వెంకయ్య అనారోగ్యం తో మరణించారు.గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు.కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకుని 5000/-రూ ఆర్థిక సహాయం చేశారు.చింతా గణేష్ ఇల్లు నిర్మించుకోవడానికి తమ సొంత నిధులతో 5000 రూ- భాగం పాపారావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేసిన గోవిందపురం సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,భాగం సాయి ప్రసాద్,మోటమర్రి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకరయ్య.ఈ కార్యక్రమంలో బొబ్బిల్ల కృష్ణ,ధార సురేష్,బూసి పోగు శ్రీనివాసరావు,ఇస్రం ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ కళాశాల భవన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రవి



జగిత్యాల, జనవరి 28 ( ప్రజాపాలన ప్రతినిధి): ఫిబ్రవరి నెలలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ సభ్యుల బృందం పర్యటన సందర్భంగా ముందస్తుగా జగిత్యాలలో నూతనంగా మంజూరైన మెడికల్ కాలేజ్ పనులను జిల్లా కలెక్టర్ రవి పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనాన్ని వీలైనంత త్వరగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్ డి ఓ మాధురి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి టెండర్ల నిర్వహణ



సారంగాపూర్, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానం జాతర టెండర్లను శుక్రవారం రోజున ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. తలనీలాలు కొబ్బరి ముక్కలు కొబ్బరికాయలు బెల్లం పూజ సామగ్రి లడ్డు ప్రసాదం తదితర టెండర్లను నిర్వహించినట్టు ఆలయ ఈఓ కాంతారెడ్డి తెలిపారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## కల్లాలు షెడ్లు నిర్మించుకోవాలి: వికారాబాద్ ఎంపీడీఓ మలుగ సత్తయ్య





వికారాబాద్ బ్యూరో 28 జనవరి ప్రజాపాలన : గ్రామంలోని అర్హులైన రైతులు కల్లాలు, షెడ్లు నిర్మించుకోవాలని వికారాబాద్ ఎంపీడీఓ మలుగ సత్తయ్య సూచించారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మోహన్, పంచాయతీ కార్యదర్శి బంద కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా 100% వినియోగించుకోవాలని హితవు పలికారు. నర్సరీ, వైకుంఠధామం, సెగ్రిగేషన్ పనులను పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయిలో తడి, పొడి చెత్త వేరుచేయడం ప్రతిఒక్కరి భాద్యత అన్నారు. తదనంతరం గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ గ్రామస్థులతో స్వచ్ఛ భారత్ పనుల పురోగతిని వాకబు చేశారు. మొత్తం 57 మంది ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్నారని కార్యదర్శి తెలిపారన్నారు. ఉపాధి హామీ కార్యక్రమంలో పొలాలకు సంబంధించిన అన్ని పనులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఎక్కువ మొత్తంలో ఉపాధి హామీ పనులు చేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా క్యాటిల్ షెడ్ గోట్ షెడ్ లాంటివి చాలా మంది రైతులు నిర్మించుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. కొలతల ప్రకారం పనిచేసి రోజుకు ప్రతి కూలీ 245 రూపాయలు పొందాలని సూచించారు. మొత్తము 15 వేల మొక్కలు పెంచుటకు ఏర్పాటు చేశారని వివరించారు. ఫిల్లింగ్ బ్యాగులలో విత్తనాలు నార్లు వేశారని గుర్తు చేశారు. ప్రైమరీ బెడ్స్ ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. గ్రామంలో ఇన్స్పెక్షన్ యాప్ అప్డేట్ చేశామని స్పష్టం చేశారు. అవెన్యూ ప్లాంటేషన్ కూడా ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీను, పంచాయతీ కార్యదర్శి కిషన్ రెడ్డి, వనసేవక్ రామచంద్రయ్య, గ్రామస్థులు దేవయ్య, వసంత్,రాజ్ కుమార్ మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో వసతులు కరోనా పేషెంట్ ల గురించి అడిగి తెలుసుకున్న బిజెపి నేతలు



శేరిలింగంపల్లి -ప్రజా పాలన (జనవరి 28) : కరోనా మహమ్మారి 3 వ దశ ప్రభావిస్తున్న తరుణంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా బీజేపీ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు "స్వస్థ్య స్వయం సేవక్ అభియాన్" లో భాగంగా కరోనా మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత వాక్సినేషన్ డ్రైవ్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో బీజేపీ నాయకులతో కలసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు%ద%రంగారెడ్డి జిల్లా మెడికల్%ద%హెల్త్ వర్క్ షాప్ ఇంఛార్జి జ్ఞానేంద్ర ప్రసాద్ సందర్శించడం జరిగింది. అనంతరం మెడికల్ ఆఫీసర్ మరియు హాస్పిటల్ సిబ్బంది తో వ్యాక్సినేషన్ డ్రైవ్ గురించి మరియు వ్యాక్సినేషన్ పై హాస్పిటల్ సిబ్బంది ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హాస్పిటల్ లో కరోన చికిత్స పొందుతున్న వారిని కలసి ఆరోగ్య చికిత్సల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే దేశం మొత్తం ఉచిత వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది. కరోనా మహమ్మారికి వ్యతిరేకంగా పోరాటం సాగించేందుకు మనమంతా వాక్సిన్ వేసుకొని కరోనా మహమ్మరిని తరిమికొట్టాలి ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ ను రంగారెడ్డి జిల్లా మెడికల్%ద%హెల్త్ వర్క్ షాప్ ఇంఛార్జిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు%ద%మెడికల్, హెల్త్ వర్క్ షాప్ సభ్యులు రఘునాథ్ యాదవ్, ఆంజనేయులు, హరిప్రియ, మణిక్ రావు, బాబురెడ్డి,రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీ సానుభూతి పరు రాలు మృతి.....



ఎర్రుపాలెం జనవరి 28 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కొద్దిరోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతూ సిపిఎం పార్టీ గ్సానుభూతి పరురాలు శుక్రవారం తెల్లవారుజామున తన స్వగృహమునందు మృతి చెందారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన షేక్ జాన్ బి (72) మృతి చెందిన వార్త తెలియగానే సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య మృతదేహాన్ని సందర్శించి పార్టీ సభ్యులతో కలిసి ఆమె పార్థివ దేహం పై సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఆమెకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉ న్నారు. కుమారుడు షేక్ బాబు జానీ గ్రామ శాఖ పార్టీ సభ్యుడని వీరయ్య తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, నారాయణ రెడ్డి, గొల్లపూడి శ్రీహరి నారాయణ, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహం ఆహ్వానము లను అందజేసిన వికాస తరంగిణి



రాయికల్ జనవరి 28( ప్రజా పాలన ప్రతినిధి ):భాగ్యనగరము (హైదరాబాద్) శంషాబాద్ ,ముచ్చింతల గ్రామం, శ్రీరామ నగరంలో శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహం 1035 కుండ. శ్రీ లక్ష్మి నారాయణ మహా క్రతువు 108 దివ్య దేశ ప్రతిష్ట కుంభాభిషేకం స్వర్ణమయ శ్రీరామానుజ ప్రతిష్ట సమున్నత స్ఫూర్తి ప్రదాత సమతా మూర్తి లోకార్పణ ఫిబ్రవరి 2.2022 నుండి, ఫిబ్రవరి 14. 2022 వరకు జరిగే శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహ కార్యక్రమము కు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళా శాసనాలతో రాయికల్ వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో రాయికల్ మండల భగవత్ బంధువులందరికీ ఆహ్వానాలను అందించ నున్నరు. అందులో భాగంగా ఈరోజు రాయికల్ తహసీల్దార్ కుందారపు మహేశ్వరం కు , రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ కు, అలాగే మండల అధ్యక్షులకు మరియు రాయికల్ మండల నాయకులకు వికాస్ తరంగిని రాయికల్ మండల శాఖ అందజేశారు. అందజేసిన వారిలో ఎద్ధ%శ%డి రాజు రెడ్డి, గన్నవరం గంగాధర్, వేల్పుల స్వామి ,లక్ష్మణ్, శైలేందర్ ,రాజ సాగర్ , గన్నవరం లక్ష్మణ్ వికాస తరంగిణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తన్నీరు హరీష్ రావుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందాళ...







పాలేరు జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ఆర్థిక శాఖ %ద% వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు కు జిల్లా సరిహద్దు లో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాలేరు శాసనసభ్యులు కందాల ఉ పేందర్ రెడ్డి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు, పార్టీ రాష్ట్ర నాయకులు వద్ది రాజు రవిచంద్ర, పలువురు నియోజకవర్గ నాయకులు కుసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి, ఇచ్చిన అల్పాహార విందులో పాల్గొన్నారు.

## నేడే బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జాతర టెండర్లు



బీరుపూర్, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కేంద్రంలో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి జాతర టెండర్లు కొబ్బరికాయ బెల్లం లడ్డు పులిహోర తలనీలాలు కొబ్బరి ముక్కలు శీతాలపానీయాలు తదితర టెండర్లను శనివారం రోజున ఉదయం 10 గంటలకు దేవస్థానం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి కాంతారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్



కొడిమ్యాల, జనవరి 28 ( ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 11వ వార్డు లో గల సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏలేటి మమత, నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు మొగిలి రాకేష్ దీకొండ చంద్రశేఖర్, కోలకాని పుష్పలత, కాయిత జలజ, రాజు, కాముని శ్రీనివాస్, మరియు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పురపాలక సంఘం అధ్వర్యంలో వినూత్న ప్రచారం



కోరుట్ల,జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి): అజాది కా అమృత్ మహోత్సవ్ స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలపై కోరుట్ల పురపాలక సంఘము వినూత్న ప్రచారం నిర్వహించింది. గురువారం సాయత్రం అంబేద్కర్ చౌరస్తా లో ఎల్ఈడీ తెర ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రత, సఫాయిమిత్రాలో చేపట్టిన కార్యక్రమాలు, దక్కించుకున్న అవార్డులు దృశ్య రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ప్రజలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కందాళ, ఇంటూరి శేఖర్..



పాలేరు జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ఆర్థిక శాఖ %ద% వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## పైస

కొందరికి ద్రవ్యం తేలికగా లభించేది. మేము ఎంత కష్టపడ్డా లభించేది కాదు. శ్రమశక్తి వస్తుమారకంలోకి లేదా శ్రమశక్తి బదిలీలోకి మార్చుకోవడం తప్ప నగదుగా మార్చి శ్రమశక్తి విలువను నిలువగా, సంపదగా మార్చుకోవడం సాధ్యపడేది కాదు. ఇది సాధ్యపడే క్రమం మొదలవడంతోనే మనిషి మనిషితనం నుండి కూలిగా మారడం మొదలైంది. ఆహార సేకరణ, వస్తు మారకం దశ అంతరించిన తరువాత కరెన్సీ, నగదు మనుషుల జీవితాలతో ఆడుకోవడం మొదలుపెట్టింది. నగదు, సంపద ఎవరి చేతిలో వుందో వారు మనుషులను, సమాజాన్ని నియంత్రించడం పెరిగింది. కోట్లాది ఆదివాసీలు, గ్రామీణ పేదలు ఇప్పటికీ నా చిననాటి జీవితాలను జీవిస్తున్నారు. పల్లెల్లో జీవించడం సుళువు. అయితే భూమి, ఉత్పత్తి సాధనాలు, నగదు లేని పల్లె జీవితం తేలికైనప్పటికీ దుర్భరం. పేదరికం, దారిద్ర్యం, కూలి చేసుకొని బతికే సేవలు అందించి ఇతరులపై ఆధారపడి బతికే జీవితంగా మారిపోయింది. రాజరిక సమాజంలో ఇలా వుండేది కాదు. స్వేచ్ఛగా బతికే వాళ్ళు.

నగదు సమాజం వేరు, వస్తుమారక శ్రమబదిలీ సమాజం వేరు. అన్నీ నగదుతో కొనుక్కోగలిగే సమాజానికి నగదులేని సమాజాలపై అయాచితంగా ఆధిపత్యం చేకూరింది. కూలి ఇంతే ఇస్తానని మమ్ముల్ని నిర్దేశించే అధికారం వచ్చింది. పనిని మేము నిలువ చేసుకోలేము. కష్టం చేస్తేనే కూలి లభిస్తుంది. అలా శ్రమశక్తిని నిలువ చేసుకొనే అవకాశం లేకపోవడం మేము ఎదుర్కొన్న సమస్య. పనిని నిల్వ చేసుకోవడం అంటే కాలాన్ని నిల్వ చేసుకోవడం. అది సాధ్యం కాదు. కాని నగదు రూపంలో చాలామంది పనిని, కాలాన్ని నిల్వ చేసుకోగలుగుతున్నారు. పని ఫలితాన్ని నిల్వ చేసుకోవడం మాత్రమే సాధ్యం. పని చేయకుండా పని ఫలితాన్ని నిల్వ చేసుకోవడం ఎలా? పని చేయించుకునే వాళ్ళే పని ఫలితాన్ని పొందుతుంటారు. ఇలా నగదున్న వారి వర్గం, రెక్కలతో కష్టం చేసుకునే వారి వర్గం రెండూ వేరయ్యాయి. మా శ్రమశక్తిని నగదుకోసం అమ్ముకోవాల్సి వచ్చింది. మా శ్రమశక్తిని మా కోసం పని చేసుకొనే అవకాశం లేకుండా చేసింది ప్రభుత్వం. ఈ దశలో వున్నంత కాలం మేము పేదరికంలోనే వుండిపోవాల్సి వచ్చింది. ఇప్పటికీ అదే స్థితి.

నగదును, సంపదను సృష్టించడం, పెంచడం అనే క్రమంలో సంపన్నులయ్యారు. ఆలోచనల నుండి నగదును సృష్టించుకొని పెంచుకునే క్రమానికి ఇటీవల ప్రాధాన్యత, గుర్తింపు పెరిగింది. కాని పని నుండి తనకు తాను నగదును సృష్టించుకొనే క్రమం ఇంకా సాధ్యం కాలేదు. బంగారం, వెండి, వజ్రాలు, రత్నాలు, నగదు వంటి మారకపు ద్రవ్యం పుట్టే క్రమంలో ఏర్పడిన అసమానతలు పని ఫలితంగా ఏర్పడిన సంపద కొందరి దగ్గర కుప్పకావడం మొదలైంది. దాంతో అసమానతలు పెరిగాయి. చిన్నప్పుడు ఇది అర్థం కాలేదు. అర్థమయ్యే వయస్సు కాదు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# తెలంగాణ కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గా నీలం పద్మ వెంకటస్వామి

హైదరాబాద్ 27 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: డిజిటల్ సభ్యత్వ నమోదు లో భాగంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. మొదటి నుండి క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ఆలేరు ప్రాంత నివాసితులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ంటున్న నాయకురాలు శ్రీమతి నీలం పద్మ వెంకటస్వామి ని ప్రతిపాదించారు. హాజరైన నాయకుల ఆమోదం మేరకు డిజిటల్ సభ్యత్వ నమోదు కమిటీ సభ్యులుగా యాదాద్రి-భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన నీలం పద్మ నియమితులయ్యారని తెలిపారు. ఈ



సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన నీలం పద్మ మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నీలం పద్మ వెంకట్ స్వామి తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి కో ఆర్డినేటర్ మరియు యాదాద్రి - భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మను తెలంగాణ రాష్ట్రం లో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమించడం పార్టీ అధినాయకులు నాపైన నమ్మకంతో పెట్టిన బాధ్యతలను తు.చ. తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

1. పెద్ద పల్లి అసెంబ్లీ నియోజకవర్గం.
2. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం.
3. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం.
4. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం.
5. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం.
6. మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం.

ఈవిధంగా ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంబంధిత నియోజకవర్గ స్థానిక నాయకుల కార్యకర్తల సహాయ సహకారాలతో అధిక సంఖ్యలో కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వాలను చేపడుతామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నా పైన ఎంతో నమ్మకంతో ఇన్ని బాధ్యతలు అప్పగించినందుకు ఎక్కువ శ్రద్ధ తో పార్టీ అభివృద్ధికి పాటు పడుతానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి, పిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావుకు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ కు, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మరియు ప్రత్యక్షంగా పరోక్షంగా నా నియామకానికి సహకరించిన పెద్దలందరికి పేరు పేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో జరిపించాలని కోరారు. అందరి నాయకుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఆలేరు నివాసి ప్రజలతో మమేకమైన నీలం పద్మ వెంకటస్వామి ఎన్నిక పట్ల వివిధ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కొందరు చరవాణి ద్వారా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహంతో పనిచేస్తారని పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీవే అని పలువురు అభిప్రాయ పడ్డారు.

## రాష్ట్రంలో పాఠశాలలను వెంటనే ప్రారంభించాలి

**ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్**



ఇబ్రహీంపట్నం జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో సెప్టెంబర్ 1 నుండే ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాయి. 50% సిలబస్ కూడా పూర్తి కాలేదు. ఆన్లైన్ విద్య అందరి విద్యార్థులకు అందుబాటులో లేదు. ఆసక్తికరంగా కూడా సాగటం లేదు. గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలు నడవలేదు. ప్రత్యక్ష బోధన సాగలేదు. పరీక్షలు లేకుండానే పై తరగతులకు ప్రమోట్ చేశారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు కూడా కొరవడినాయి. కోవిడ్ మూడవ దశ లేదా ఒమైక్రాన్ ప్రభావం రాష్ట్రంలో పరిమితంగానే ఉంది. గుళ్ళలో రాని కరోనా, బస్సులో రాని కరోనా,సినిమా హాల్లో రాని కరోనా, బార్లలో రాని కరోనా బ్రాందీ షాపుల్లో రాని కరోనా, రాజకీయ నాయకుల మీటింగ్లలో రాని కరోనా, రైతుబంధు ర్యాలీలో రాని కరోనా ఇక్కడ, ఎక్కడా రాని కరోనా కేసులు పాఠశాలలో మాత్రమే వస్తాయా? విద్యాసంస్థలు మూసివుంచటం ఎంత వరకు న్యాయం విద్యాసంస్థల ను మూసివేతని వెనక్కు తీసుకోవాలి అని అన్నారు. పాఠశాలల్లో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, రోజు శానిటైజర్ చేస్తూ, విద్యార్థులకు కోవిడ్ పైన అవగాహన ప్రభుత్వం కల్పించాలి అని అన్నాను. వెంటనే విద్యాసంస్థలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## భూగర్భ డ్రైనేజీ ప్రారంభించిన సర్పంచ్ నాగరాజు



ఇబ్రహీంపట్నం జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి :రంగరెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పరిధిలో శుక్ర వారంరోజు చిత్తాపురం గ్రామంలో జి పి నిధులు నుండి 5 లక్షల రూపాయలు భూగర్భ డ్రైనేజ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బొడ్డు నాగరాజు ఉప సర్పంచ్ రేణుక రవి వార్డు సభ్యులు శ్రీనివాస్ విజయశ్రీ శర్మ, చంద్రయ్య, ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ఏర్పుల చంద్రయ్య, స్కూల్ చైర్మన్ కృష్ణ, మల్లేష్, రమేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్‌కు తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి శంకుస్థాపన



తాండూర్ ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బషీరాబాద్ మండలం లోని వాటర్ ట్యాంక్ నిర్మాణం కు తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి కొరత తీర్చడానికి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు సర్పంచ్ నర్సింలు ఆశయం మేరకు నిధులు మంజూరు చెప్పారు మండలంలో రోడ్ల అభివృద్ధికి బషీరాబాద్ మండలం లో రోడ్ల అభివృద్ధికి రోడ్డు సుమారు రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేయనున్నట్లు చెప్పారు రోడ్లు బిటి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు బషీరాబాద్ మండలం లోని నుండి మైల్వార్ వరకు రోడ్డు కోసం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు మండలంలో సుమారు రెండు కోట్ల రూపాయలు రెండు కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు కృషి చేస్తున్నట్లు తెలిపారు వెనుకబడిన ప్రాంతానికి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్ నర్సింహారెడ్డి బాబు శివ రామ్ నాయక్ సిద్దేశ్వర్ ఎంపీటీసీ లక్ష్మీ బాయి తదితరులు పాల్గొన్నారు వాల్ నాయక్ తండ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు అదే విధంగా గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ మండల నాయకులు



ఇబ్రహీంపట్నం జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి :తెరాస పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మా ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం తెరాస మండల అధ్యక్షుడు చిలకల బుగ్గ రాములు, మరియు మండల ప్రధాన కార్యదర్శి గంగి రెడ్డి భాస్కర్ రెడ్డి, రాయపోల్ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి, బుట్టి రాములు, కోట్ల రణదిర్ రెడ్డి, చేనేల్లి నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కే ఈశ్వర్,దోర్నాల మల్లేష్,ఉడతల సతీష్ గౌడ్, మంద మోహన్, కానపురం శ్రీధర్, రాయిపోల్ తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు డొంకని బాలు గౌడ్, మరియు , మండల సీనియర్ నాయకులు, రాయపోల్ గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## విద్యాశాఖ లో ఖాళీలు భర్తీ చేయాలి

**ఎస్.టీ.యూ.టి.ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య**





కోరుట్ల, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి): దీర్ఘకాలంగా విద్యాశాఖ లో ఖాళీగా ఉన్న పిజి ఎచ్ఏం, ఎంఈఓ, డీయైఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్.టీ.యూ.టి.యస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్.టీ.యూ.టి ఎస్ కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ ని ఎంపిడిఓ నీరజ, ఎంఈఓ గంగుల నరేశం , ఎస్టిటీఓ లావణ్య ల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 317 జీ. ఓ ద్వారా జరిగిన ఉపాధ్యాయుల విభజన అనంతరం ఏర్పడిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, విభజన సమయంలో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించాలని కోరారు. వేసవి సెలవుల్లో స్కూల్ సీనియారిటీ , సర్వీసు సీనియారిటీ పరిగణనలోకి తీసుకొని సాధారణ బదిలీలు , పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని,పెండింగ్ పిఆర్సి, డి ఎ బకాయిలను విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్.టీ.యూ.టి ఎస్ కోరుట్ల మండల అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు పాలెపు శివరామకృష్ణ, నల్ల సాయికుమార్, కథలాపూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్ల రాజకిరణ్,అడెపు రాజశేఖర్, జిల్లా నాయకులు అకీల్ అహ్మద్, రవూఫ్, సిరిపురం రాజేష్, ప్రభాకర్,తడుక రమేశ్ ,కట్కమ్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి రావడం తోటి పోల్కంపల్లి గ్రామ సర్పంచి శుభాకాంక్షలు తెలిపారు



ఇబ్రహీంపట్నం జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి నీ పోల్కంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండ్ల దానయ్య, గ్రామ సర్పంచ్ అండాలు గి, కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అధ్యక్షుడు దానయ్య మాట్లాడుతూ. ఈరోజు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి రావడం ఆనందంగా ఉందని రేపు భవిష్యత్ తరాలకు బాట చూపే విధంగా టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తామని అన్నారు ఈరోజు రాష్ట్రంలో సంక్షేమ పథకాల తోటి ముందుకు పోతుందని అదేవిధంగా రైతులకు రైతుబంధు సహకరిస్తూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విధంగా పనిచేయాలని సూచించారు.

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్యేని సాంప్రదాయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు



ఇబ్రహీంపట్నం జనవరి28 ప్రజా పాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో పోల్కంపల్లి గ్రామానికి చెందినవారిమి ఈరోజు క్యాంపు కార్యాలయానికి చేరుకుని టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దానయ్య గౌడ్ సర్పంచ్ చెరుకూరి అండాలు గిరి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే కి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి దక్కడం ఆయన చేసుకున్న సుకృతం అని అన్నారు ఈరోజు వరకు నియోజక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పైన నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి గా ఉన్నారు కాబట్టి గుర్తించి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం ఆనందం వ్యక్తం చేస్తున్నాం ఈరోజు నియోజవర్గం ఒకటే కాకుండా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విస్తరించి ప్రజలందరికీ అందుబాటులో ఉ ంటూ టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు చిలక బుగ్గ రాములు, ఆదర్శ రైతు గూడం యాదయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి పెద్ద మొత్తాన్ని ధనరాజ్, కంబాలపల్లి కృష్ణ, కంబాలపల్లి బాలు, ఏదుల్ల కుమార్ పెద్దమ్మతల్లి భగత్, నందికొండ భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలసిన ప్రొఫెసర్ డా.పి.జితేందర్



కొడిమ్యాల, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి గురువారం ఎం.జి.ఎం. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.జితేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డా.పి.జితేందర్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్యపరమైన అవసరతలలో తన దృష్టికి తీసుకువచ్చిన ప్రభుత్వ పరంగా తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. డా.పి. జితేందర్ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డి.ఎం.హెచ్.ఓ. గా, వివిధ ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు గా సేవలందించి అవార్డులను సాధించినవిషయం తెలిసిందే. ఆయనవెంట కొడిమ్యాల యువజన నాయకులు కాయిత రాజు ఉన్నారు.

